# U-13-A

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 8 (గరిష్ఠ. మార్కులు : 80) సమయం: 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ, బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్న పత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 పార్ట్ - ఎ సమయం : 2 గం॥లు

I అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)

1. ఈ కింది పద్యాలలో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. 1 x 8 = 8

వితతోల్కాశనిపుంజ .................................... దత్వాలుర్ భయంబందగన్

(లేదా)

చదువది యెంతగల్గిన .................................. నేర్చునటయ్య భాస్కరా!

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 x 1 = 4

గుహలను సమీపిస్తుంటే ఇటు పచ్చనికొండ, అటు పచ్చనికొండ. ఈ రెండు కొండల మధ్య 'వాఘోరా' నదిరాళ్ళ గుట్టల గుండా జలజలా ప్రవహిస్తూ నది పాడుకొనే పాటలను వింటూ, నది అంచు వెంట కాలినడకన, గుహలకు చేరాలి. మీ పైన నీలాకాశం, మిమ్ము అలరిస్తూ అడవి పువ్వులు, మిమ్ము ఆవరిస్తూ ఆ పువ్వుల కమ్మని నెత్తావులు. గుహలను చేరేవరకు రెండు, మూడు మెలికలను కాబోలు మీరు తిరుగుతారు. ఏ మెలికలో అడుగు పెడితే, దానికి అదే ఒక ప్రపంచం.

[ Turn Over

ప్రశ్నలు:

2. గుహల సమీపంలో ప్రవహిస్తున్న నది పేరేమిటి?
3. కణకణ, గడగడ ఇటువంటి పదాలను ధ్వన్యనుకరణ పదాలు అంటారు. పై పేరాలో అటువంటి పదం ఉంది. వెతికి రాయండి.
4. "పువ్వుల కమ్మని నెత్తావులు" అంటే ఏమిటి?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది వ్యవహార రూపాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 x 1 = 4

అమరావతి

ది: 22-11-2018.

ప్రియమైన మిత్రుడు శ్రీకర్‌కు,

నీ మిత్రుడు వినయ్ రాయునది.

ఉభయకుశలోపరి. నేను బాగానే చదువుచున్నాను. నీవు బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను. నేను ఒక చిన్నకథ చదివాను. గాంధీజీ జీవితానికి సంబంధించింది. నువ్వు ఆ కథ చదువుతావని ఇక్కడ రాస్తున్నాను.

> మహాత్మా గాంధీ బాలునిగా ఉన్నప్పుడు ఆయనను "మోనియా" అని పిలిచేవారు. ఒకనాడాయన ఇంటి సమీపంలో దేవాలయ ప్రాంగణంలో కొందరు పిల్లలు ఆయనను కొట్టారు. ఈ విషయం తల్లికి చెప్పాడు. "నీవు వారిని తిరిగి కొట్టలేక పోయినావా?" అని ఆమె అన్నది. "అమ్మా! ఆ పని చెయ్యమని నీవేల అంటున్నావు? నేను వారి సోదరుడను కదా!" అని మోనియా తల్లితో అన్నాడు.

ఈ చిన్న కథలో తోటి వారితో ఎలా మెలగాలో, తప్పు చేసిన వారిపట్ల ఏ భావం కలిగి ఉండాలో ఉంది కదా! ఈ కథ నీకూ నచ్చి ఉంటుందని అనుకుంటూ, దసరా సెలవులు ఎలా గడిపావో విశేషాలతో లేఖరాయి.

| చిరునామా |
|---|
| డి. శ్రీకర్ |
| 8వ తరగతి, |
| జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, |
| దేవులపల్లి, |
| ప॥గో॥ జిల్లా. |

ఇట్లు,

నీ మిత్రుడు,

కె. వినయ్,

8వ తరగతి,

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,

అమరావతి,

గుంటూరు జిల్లా.

ప్రశ్నలు :

6. గాంధీజీని బాల్యంలో ఏ పేరుతో పిలిచేవారు?

[ Contd... 3rd

7. గాంధీజీ తనను కొట్టిన వారిని తిరిగి కొట్టడానికి ఎందుకు నిరాకరించాడు?
8. ఈ కథ ద్వారా నీవేం తెలుసుకున్నావు?
9. పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**ఈ కింది పరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 x 1 = 4

శ్రమైక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని
కష్టజీవులకు, కర్మవీరులకు
నిత్యమంగళం నిర్దేశిస్తూ,
స్వస్తి వాక్యములు సంధానిస్తూ,
స్వర్ణ వాద్యములు సంరావిస్తూ,
వ్యథార్త జీవిత యథార్థ దృశ్యం
పునాదిగా ఇక జనించబోయే
భావివేదముల జీవనాదములు
జగత్తుకంతా చవులిస్తానోయ్.

ప్రశ్నలు:

10. భావివేదములు, జీవనాదములు దేని నుండి పుడతాయి?
11. భక్తి, ముక్తి, రక్తి వంటి పదాలు వాక్యం చివర ఉంటే దానిని 'అంత్యప్రాస' అంటారు. అటువంటి మూడు పదాలు పై గేయంలో ఉన్నాయి వెతికి రాయండి.
12. ఏ సౌందర్యం గొప్పదని కవి ఉద్దేశం?
13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్నతయారుచేయండి.

**ఈ కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 x 1 = 4

చీమలు పెట్టిన పుట్టలు
పాముల కిరవైనయట్లు పామరుడుదగన్
హేమంబు కూడబెట్టిన
భూమీశుల పాలజేరు భువిలో సుమతీ!

ప్రశ్నలు :

14. చీమలు పెట్టిన పుట్టలు వేటికి స్థానమవుతాయి?
15. పై పద్యంలో కవి పామరుడిని ఎవరితో పోల్చాడు?

16. 'బంగారం' అనే అర్థం వచ్చే పదం పై పద్యంలో ఉంది. గుర్తించి రాయండి.

17. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : 36 మార్కులు

**ఈ కింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో జవాబులు రాయండి.** 2 x 2 = 4

18. శతక ప్రక్రియను పరిచయం చెయ్యండి.

19. అజంతా చిత్రాలు పార్శ్వభాగ రచయిత గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

**ఈ కింది వ్యాసరూప ప్రశ్నలకు 10 లేదా 12 వాక్యాలలో జవాబులు రాయండి.** 4 x 8 = 32

20. గరుత్మంతుడు తన తల్లి దాస్యాన్ని ఏ విధంగా పోగొట్టాడో రాయండి.

(లేదా)

వశిష్ఠుడు వివరించిన 'హరిశ్చంద్రుని సద్గుణాలేమిటో' రాయండి.

21. దృష్టి, వినికిడి, వాసనలను పసిగట్టే విషయంలో జంతువులు మానవుని కంటే ముందున్నాయని సమర్థిస్తూ, ఉదాహరణలతో రాయండి.

(లేదా)

"ఉత్తమ సమాజ రూపకల్పనకు కుటుంబ వ్యవస్థే వెన్నెముక" అనడానికి కారణాలు రాయండి.

22. "హద్దులు - హద్దులు" నాటికలోని మీకు నచ్చిన హాస్య సన్నివేశాన్ని రాయండి.

(లేదా)

"గుశ్వం" నాటికలో శిష్యులు ఎలాంటి వారు? వారి అమాయకత్వాన్ని గురించి సొంతమాటలలో రాయండి.

23. వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం మంచిది కాదని తెలియజేస్తూ ప్రజలందరికీ తెలియజేయడానికి "కరపత్రం" తయారు చేయండి.

(లేదా)

రైతు గొప్పదనాన్ని వివరిస్తూ వ్యాసం రాయండి.

Regd.No. | | **U-13-B** | Marks: | |

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2018 - 2019)
## ప్రథమ భాష - తెలుగు
## పార్టు - బి

తరగతి : 8 (గరిష్ఠ మార్కులు: 20) సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ....................................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

III. **భాషాంశాలు : (20 మార్కులు)**

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. 20 x 1 = 20

24. తావినికికి జిక్కెc "<u>జిల్వ</u>" (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) చేప బి) పాము సి) ఏనుగు డి) తేనెటీగ

25. ఇల్లు - అనందాల "<u>హరివిల్లు</u>" (అర్థాన్ని గుర్తించండి) ( )

ఎ) ఇంద్రధనస్సు బి) మేఘం సి) ఆనందం డి) సత్కారం

26. మెరుపులతో పాటు <u>**కులిశములు**</u> రాలాయి (పర్యాయపదాలు గుర్తించండి) ( )

ఎ) పన్నగం, పిడుగు బి) అశని, పిడుగు సి) అశని, ఫణి డి) గగనం, సర్పం

27. <u>**భానుడు**</u> ప్రపంచానికి వెలుగునిస్తున్నాడు. <u>**ఆదిత్యుడు**</u> జగానికి మిత్రుడు ( )
(సమానార్థక పదాన్ని గుర్తించండి)

ఎ) ఇంద్రుడు బి) సోముడు సి) చంద్రుడు డి) సూర్యుడు

[ Turn Over

28. నా <u>కరము</u>లో ఉన్న అరటి పండును కరి <u>కరము</u>కు అందించాను. ( )
(నానార్థాలు గుర్తించండి)
ఎ) చేయి, హస్తము బి) హస్తము, కేలు సి) చేయి, ఏనుగు డి) చేయి, తొండము

29. ఆయత <u>పక్ష</u> తుండహతి. పక్షము అనే పదానికి నానార్థాలు గుర్తించండి. ( )
ఎ) వైపు, రెక్క బి) రెక్క, వారం సి) పులుగు, పక్షి డి) ఖగం, పక్షి

30. <u>ప్రాణము</u>న్నంత వరకూ నిజాయితీగా బతకాలి (వికృతి గుర్తించండి) ( )
ఎ) పానము బి) ప్రానము సి) పాణము డి) పాణం

31. మనం <u>'చట్టం'</u> అతిక్రమించకూడదు (ప్రకృతిని గుర్తించండి) ( )
ఎ) చుట్టం బి) శాస్త్రం సి) క్షేమం డి) శీర్షం

32. రాజు <u>కొలువుసేసి</u> ప్రజలతో పలికెను (పదాన్ని విడదీయండి) ( )
ఎ) కొలువు+జేసి బి) కొలువు+చేసి సి) కొలువున్+జేసి డి) కొలువుం + చేసెన్

33. "అచ్చునకు ఆమ్రేడితంబు పరంబగునపుడు సంధియగు" ఈ సూత్రం వర్తించే సంధి పదాన్ని గుర్తించండి. ( )
ఎ) నెగడెండమములు బి) అత్యుగ్ర సి) ఔరౌర డి) వంటాముదం

34. నర్తకి <u>సభాభవనం</u>నందు నర్తించెను. (విగ్రహవాక్యం గుర్తించండి) ( )
ఎ) సభ నందు భవనము బి) సభలో భవనము
సి) సభ వలన భవనము డి) సభ కొరకు భవనము

35. కింది వానిలో తృతీయా తత్పురుష సమాసపదాన్ని గుర్తించండి ( )
ఎ) కాలుసేతులు బి) నాలుగుదిక్కులు
సి) బుద్ధిహీనుడు డి) షడ్రుచులు

36. కింది వాటిలో సరైన సంశ్లిష్ట వాక్యాన్ని గుర్తించండి. ( )
ఎ) లత, శ్రీలత అక్కా చెల్లెళ్ళు
బి) చెట్లు చిగిర్చిపూలు పూశాయి.
సి) రైలు వచ్చింది. చుట్టాలు రాలేదు.
డి) మీరు అల్లరి చేయవద్దు. కూర్చోండి.

37. సమప్రాధాన్యం గల వాక్యాలు ఏకవాక్యంగా ఏర్పడితే అది ఏ వాక్యం ( )
ఎ) సంయుక్త వాక్యం బి) సంశ్లిష్ట వాక్యం సి) సామాన్య వాక్యం డి) సంక్లిష్ట వాక్యం

[ Contd... 3rd

38. ప్రజలు శాంతిని కోరుతున్నారు (సరైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) ప్రజలు శాంతిని కోరడం లేదు

బి) ప్రజలచే శాంతి కోరబడుచున్నది

సి) శాంతిని ప్రజలు కోరుచున్నారు

డి) శాంతి చేత ప్రజలు కోరుతున్నారు.

39. "రాముడు" ఇది ఏ గణం ( )

ఎ) ర గణం బి) జ గణం సి) భ గణం డి) న గణం

40. మూడూ లఘువులు గల గణం ఏది? ( )

ఎ) స గణం బి) న గణం సి) ర గణం డి) మ గణం

41. గోరంత విషయాన్ని కొండంతలుగా చేసి చెప్పే అలంకారం ఏది ? ( )

ఎ) ఉపమాలంకారం బి) ఉత్ప్రేక్షాలంకారం

సి) అతిశయోక్తి అలంకారం డి) రూపకాలంకారం

**క్రింది పదాలనుపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

42. కనుమరుగు :

________________________________________

________________________________________

43. తలదాచుకొను :

________________________________________

________________________________________